అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వానం

నిజాంపేట, మే 5: మండలంలోని చల్మెడలో ఈ నెల 12 నుంచి 14 వరకు మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని మున్నూరు కాపు సంఘం సభ్యులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రావాలని బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని ఆ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి,మావురం రాజు,మున్నూరు కాపు సంఘం సభ్యులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అల్లాదుర్గం, మే 5: లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు సోమవారం వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి పంపిణీ చేశారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించమే లక్ష్యం

నిజాంపేట, మే 5: మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యమని భగీరథ ఏఈ భిక్షపతి అన్నారు. సోమవారం రజాక్‌పల్లి పంచాయతీలోని ఖాసీంపూర్‌లో భగీరథ ఏఈ భిక్షపతి నీటి స్వచ్ఛతపై ఎలక్రోడ్ పరీక్షల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించి మాట్లాడారు. నీటి స్వచ్ఛతపై నిర్వహించిన పరీక్షల్లో బోరు నీటిలో అధికంగా లవణాలు ఉన్నాయని.. భగీరథ వాటర్ ట్యాంకుల నుంచి పైపుల ద్వారా ఇంటింటికీ వస్తున్న భగీరథ నీటిని తాగుటకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, గ్రామస్తులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రామాయంపేట, మే 5: నేడు రామాయంపేటలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నదని ఏఈ తిరుపతిరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. రామాయంపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, రామాయంపేట నుంచి కోనాపూర్ వరకు లైన్ చెకింగ్ కారణంగా నాలుగు గంటల పాటు విద్యుత్ నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భవిత కేంద్రంలో తనిఖీ

మెదక్ అర్బన్,మే 5: జిల్లా కేంద్రంలోని స్టేడియం వద్దనున్న భవిత కేంద్రాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శుభవల్లి సోమవారం తనిఖీ చేశారు. సిబ్బందితో చర్చించి, పలు సూచనలు చేశారు. ఆమె వెంట డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రామశర్మ, భవిత కేంద్రం రిసోర్స్ పర్సన్ వెంకటేశ్ ఉన్నారు.

హమాలీల సంఖ్యను పెంచాలి

వెల్దుర్తి, మే 5: కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం తూకాన్ని వేగవంతం చేయాలని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మైసయ్య కోరారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు.

వెల్దుర్తి తహసీల్దార్‌గా బాలలక్ష్మి

వెల్దుర్తి, మే 5: వెల్దుర్తి తహసీల్దార్‌గా బాలలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా వెల్దుర్తి తహసీల్దార్ కృష్ణ, రేగోడ్‌కు బదిలీ కాగా రేగోడ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బాలలక్ష్మి వెల్దుర్తికి వచ్చారు.

అణగారిన వర్గాలకు సేవలందించాలి

రామాయంపేట, మే 5: పారిశుధ్య, బీడీ, మున్సిపల్ తదితర వర్గాలకు సేవలందించాలని డాక్టర్ హేమరాజ్‌సింగ్ అన్నారు. సోమవారం రామాయంపేటలోని సీఐటీయూ జిల్లా మహాసభలను దిగ్విజయం చేసిన బాలమణిని అభినందించారు. మాసుల రామరారాజు, మాసుల లింగం, బసన్నపల్లి మల్లేశం ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, KURMA BEERAIAH (New Name), previously called SIRRA BEERAIAH (Old Name), R/o. H.No. 3-8, Bhoompally (V), Akbarpet - Bhoompally (M), Siddipet Dist-502 102, Telangana. I have Changed My Name from SIRRA BEERAIAH to KURMA BEERAIAH.
NT-Venkat

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డాక్యుమెంట్ పోయినది

ఆర్.సురేఖ, భర్త: రవి, నివాసం: ఇం.నెం. 1-12/149, జె.జె. నగర్, అల్వాల్, సికింద్రాబాద్ అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, 16-04-2025న అల్వాల్ నుండి కుచారం గ్రామానికి ఆటోలో ప్రయాణిస్తుండగా నా యొక్క భూమికి చెందిన ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1470/2013 (లింక్ డాక్యుమెంట్) పోయినది. ఎవరికైనా దొరికినచో సంప్రదించగలరు:
9390085802

ధరణితోనే 80 శాతం భూ సమస్యలు పరిష్కారం

- భూ భారతిలో పైలట్ ప్రాజెక్ట్ మండలంగా చిలిపిచెడ్
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

చిలిపిచెడ్:రహీంగూడలో రైతు సమస్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్

నర్సాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ మండల టాపర్ మరియమ్ మీర్జాబేగ్, ఆమె తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

చిలిపిచెడ్, మే 5: కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి చట్టంలో 80 శాతం భూ సమస్యలు అప్పుడే పరిష్కరించారని, ఇంకా 20 శాతం భూ భారతిలో పరిష్కరించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. జిల్లాలోని భూ భారతి చట్టంలో పైలట్ ప్రాజెక్టు కింద చిలిపిచెడ్ మండలం ఎంపికైంది. దీంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 14వ తేదీ వరకు రైతులకు భూ సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం మండలంలోని రహీంగూడ, రాందాస్ గూడ రెవెన్యూ గ్రామాల్లో రెండు టీంలతో రైతు సమస్యలు పరిష్కరించారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ చిలిపిచెడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు అందజేసిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేసిందన్నారు. పైలట్ మండలంలో సదస్సులు పూర్తియ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా భూ భారతి రైతు సదస్సులు నిర్వహిస్తామన్నారు. రహీంగూడలో చెరువు కుంటను కొంత మంది రైతులు కబ్జా చేస్తున్నారని, చెరువు శిఖం సర్వే చేసి కాపాడాలని గ్రామస్తులు కలెక్టర్‌కు కోరారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు తెలిపారు. ఇద్దరు తహసీల్దార్లు సహదేవ్, ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సింధూజ, సఫీ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్, మే 5: పలువురు బాధితులకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి నర్సాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో రూ.1.95 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నర్సాపూర్‌కు చెందిన ఎండీ నజీర్‌కు రూ.13,500, పట్నం శ్రీనుకు రూ.60 వేలు, కాగజ్‌మద్దూర్ మీసాల యాదగిరికి రూ.60 వేలు, శివంపేట్ మండలం దొంతికి చెందిన వెంకటేశ్ రూ.60 వేల చెక్కులు అందజేశారు.

మండల టాపర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

పదో తరగతి ఫలితాల్లో మండల్ టాపర్‌గా నిలిచిన విష్ణు హైస్కూ ల్ విద్యార్థిని మరియమ్ మీర్జాబేగ్(584)ను వారి తల్లిదండ్రులైన డాక్టర్ మీర్జా నజీమ్ బేగ్, డాక్టర్ ఫౌజియా జహీర్‌లను ఎమ్మెల్యే సత్కరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు

నర్సాపూర్, మే 5: ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని కలెక్టర్ రాహుల్‌రాజ్ వెల్లడించారు. సోమవారం మండలంలోని ఆడ్మాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించి, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా ప్రమాణాలపై ఎంఈవో ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పాఠశాల నిర్వహణ, పిల్లల విద్యా ప్రమాణాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా పిల్లల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయుడు రవిరాజ్ ఆటపాటలతో వినూత్న విద్యాబోధన చేయడంతో అభినందించారు. పాఠశాల సుందరీకరణకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలు ఇల్లు కట్టుకోవాలరి కన్న కలలు సాకారం చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందన్నారు. సర్వే పక్కాగా జరిగేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత మండల ప్రత్యేక అధికారులదని తెలిపారు.

చిలిపిచెడ్: సోమక్కపేటలో వరి ధాన్యంకు తేమ శాతం చూస్తున్న, కలెక్టర్ రాహుల్ రాజ్

సోమక్కపేటలో కొనుగోలు కేంద్రం పరిశీలన

చిలిపిచెడ్, మే 5: ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం భూ భారతి రైతు సదస్సు వచ్చిన కలెక్టర్ సోమక్కపేట సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యంలో తేమ శాతం పరిశీలించారు. రైతులకు రానున్న 15 రోజులు ఎంతో కీలకమని, ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగించాలన్నారు. ధాన్యంలో తేమ శాతం రాగానే మిల్లులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

నర్సాపూర్: ఆడ్మాపూర్‌లో పాఠశాల గదిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

ప్రజావాణి అర్జీలపై దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ నగేశ్

మెదక్, మే 5 (నమస్తే తెలంగాణ): సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ నగేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో డీఆర్వో భుజంగరావు, డీఆర్‌డీవోతో కలిసి అదనపు కలెక్టర్ అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా (56) అర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ధరణి-19, పింఛన్లు-03, ఇందిరమ్మ ఇండ్లు-10, ఇతర సమస్యలు 24 మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

మెదక్‌లో ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

సమస్యలు పరిష్కరించాలి

మెదక్ అర్బన్, మే 5: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

కాట్రియాలలో కొనుగోలు కేంద్రంలోని మ్యాచర్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్

రామాయంపేట, మే 5: కాట్రియాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని మ్యాచర్‌ను తహసీల్దార్ రజినీకుమారి పరిశీలించారు. సోమవారం కొనుగోలు కేంద్రాన్ని పర్యటించిన తహసీల్దార్ రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలన్నారు. తూకంలో మోసాలు ఉండవన్నారు. ధాన్యం తరలించేందుకు అదనంగా లారీలు పంపుతామన్నారు. మ్యాచర్ రావడంతోనే తూకం వేయాలని వెంటనే లారీలలో ధాన్యాన్ని తడవకుం డా రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. అక్కడిని నుంచి లక్ష్మాపూర్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ.గౌస్ ఉన్నారు.

ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలి

చేగుంట: ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేస్తున్న ఏఎవోలు విజృంభణ, దివ్య

రామాయంపేట: మాట్లాడుతున్న శాఖ కమిషన్ సభ్యుడు రాములు నాయక్

రామాయంపేట రూరల్, మే 5: సన్న, చిన్న కారు రైతులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు రాములునాయక్ సూచించారు. సోమవారం రామాయంపేట మండలం రాయిలాపూర్ రైతు వేదికలో జరిగిన రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు అన్నదాతలకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ఏడీఏ రాజ్ నారాయణ పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

నర్సాపూర్, మే 5: మండలలోని పెద్దచింతకుంటలో ప్రొఫేసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్స్‌టెన్షన్ శాస్త్రవేత్త రవీందర్‌నాయక్, ఏవో దీపిక, ఏఈవో లక్ష్మి పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

చేగుట,మే5:ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా నమోదు చేసుకోవాలని నార్సింగి మండల వ్యవసాయశాఖా అధికారి ఎం యాదగిరి తెలిపారు. నార్సింగిలో రైతు వేదికలో రైతులకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేశారు. కార్యక్రమంలో ఈ ఏఎవోలు విజృంభణ,దివ్య పలువురు రైతులున్నారు.

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

రామాయంపేటలో సమ్మర్ క్యాంపు

వెల్దుర్తిలో సమ్మర్ క్యాంప్‌పై అవగాహన

నిజాంపేట, మే5: ఉన్నత పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో యాదగిరి సూచించారు. సోమవారం నిజాంపేటలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించి, మాట్లాడారు. వినోదంతో పాటు విజ్ఞానం పొందుటకు ఈ సమ్మర్ క్యాంప్ దోహదపడుతుందన్నారు. ఈ నెల 19 వరకు ఉదయం 8 నుంచి 11 వరకు కొనసాగనున్న సమ్మర్ క్యాంప్‌లో కుట్లు, అల్లికలు, ఆటలు, యోగా, డ్రాయింగ్ నేర్పించనున్నట్లు తెలిపారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

రామాయంపేట, మే 5: బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్న పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరానికి విచ్చేసి విద్యార్థులకు ఆటపాటలపై, కథలు, వివిధ క్రీడల్లో నైపుణ్యం సాధించాలన్నారు. 15 రోజుల పాటు వేసవి శిక్షణ ఉంటుందన్నారు. ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో పాల్గొనేలా శిక్షణ ఇస్తామన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, మే 5: పాఠశాలలో నిర్వహించే సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో యాదగిరి తెలిపారు. సోమవారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి సాంబయ్యతో కలిసి ప్రిన్సిపాల్, ఎంఈవో యాదగిరి ప్రారంభించారు. 15 రోజుల పాటు పాఠశాలలో విద్యార్థులకు యోగా, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లిష్, కంప్యూటర్‌ను నేర్పిస్తామన్నా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గాలివాన బీభత్సం

- వడగండ్ల వానతో అతలాకుతలం
- అల్లాదుర్గంలో 264 ఎకరాల్లో పంట నష్టం
- విరిగిన చెట్లు, రాలిపోయిన వరి గింజలు, లేచిపోయిన రేకుల షెడ్లు

రామాయంపేట: సుతారిపల్లిలో విరిగి పడిన చెట్లు

రామాయంపేట: కోనాపూర్ గ్రామంలో రాలిపోయిన వరి గింజలు

రామాయంపేట/నిజాంపేట/అల్లాదుర్గం, మే 5: రామాయంపేట, నిజాంపేట, అల్లాదుర్గం మండలాల్లో కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. రామాయంపేట మండలంలో రాయిలాపూర్, కోనాపూర్ గ్రామాల్లో వడగండ్ల వర్షం కురిసింది. 50 మంది రైతులకు చెందిన వంద ఎకరాల్లో ధాన్యం నేలరాలిపోయింది. రైతు దీపక్‌రెడ్డికి చెందిన రేకుల షెడ్డు కూలిపోయింది. నిజాంపేట మండల వ్యాప్తంగా ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. చెట్లు విరిగి నివాసాలపై పడ్డాది. మామిడి రైతు పంజా శ్రీనివాస్ 5 ఎకరాల మేర మామిడి తోటలోని కాయలు నేలరాలాయి. అల్లాదుర్గం మండలంలో అకాల వర్షానికి 264 ఎకరాల పంట నష్టం జరిగినట్లు ఏవో రాకేశ్‌కుమార్ తెలిపారు. గడిపెద్దాపూర్‌లో వడగండ్ల వర్షం కురిసింది. దీంతో వరి పంట నష్టం జరిగింది. పంట నష్టం పూర్తి వివరాలు జిల్లా కార్యాలయానికి పంపించామని ఆయన పేర్కొన్నారు.

నిజాంపేటలో నేలరాలిన మామిడి కాయలను చూపుతున్న రైతు పంజా శ్రీనివాస్

అల్లాదుర్గం మండలంలో పంట నష్టాన్ని నిర్ధారిస్తున్న అధికారులు

హరీశ్‌రావుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

చేగుట, మే 5: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగాయ్యగారి రాజిరెడ్డి సోమవారం కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. రాజిరెడ్డి సోదరుడి కుమారుడి వివాహానికి రావాలని కోరుతూ హరీశ్‌రావును హైదరాబాద్‌లోని కోకపేటలో ఆయన నివాసంలో కలిశారు. ఆయన వెంట నాయకులు గొర్రె వెంకట్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి తదితరులున్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

చిన్నశంకరంపేట, మే 5: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాణికుమారి తెలిపారు. ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎంపీసీలో 40, బైపీసీ40, సీఈసీ 40, ఎంఈసీ 40 చొప్పున ఖాళీలు ఉన్నాయని, బాలికలకు ప్రత్యేక హాస్టల్ సదుపాయం ఉన్నదని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి ఫీజు లేదని, ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న ప్రదర్శిస్తారని తెలిపారు.

బీహారీ హమాలీలను ఏర్పాటు చేస్తాం

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్

రామాయంపేట, మే 5: అకాల వర్షం- తడిసిన ధాన్యం శీర్షికన నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ రజినీ కుమారి స్పం దించారు. సోమవారం రామాయంపేటలోని మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత ఉందని రైతులు చెప్పడంతో ఆందోళన చెందవద్దన్నారు. తొందర్లోనే బీహారీ హమాలీలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు.

హోటళ్లు, బేకరీలపై దాడులు, జరిమానాలు

బేకరీ యాజమానికి జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్

మెదక్ మున్సిపాలిటీ, మే 5:మెదక్‌లో హోటళ్లు, బేకరీలు, టీ స్టాళ్లపై మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి జరిమానాలు విధించారు. శనివారం హోటళ్లు, బేకరీ, స్వీట్ హౌస్‌లపై దాడులు నిర్వహించిన మున్సిపల్ అధికారులు సోమవారం సైతం దాడులు చేసి, శుభ్రత పాటించని హోటళ్లు, టీస్టాళ్ల నిర్వాహకులను హెచ్చరించారు. నాణ్యత పాటించని బెస్ట్ బేకరీకి రూ.10 వేలు, టీ 20 హోటల్‌కు రూ.5 వేల జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్ మాట్లాడుతూ హోటల్ నిర్వాహకులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిల్వ చేసిన, కుళ్లిన ఆహార పదార్థాలు ఉంచరాదని, ఏ రోజు తినుబండరాలు ఆ రోజే తయారు చేసి విక్రయించాలని సూచించారు. ఆహార పదార్థాలపై దుమ్ముధుళి పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ పారిశుధ్య జవాన్లు తదితరులు ఉన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

మెదక్ మున్సిపాలిటీ, మే 5: మెదక్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీలో బీజడ్సీ, ఎంజడ్సీ, ఎంపీసీఎస్, ఎంపీసీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బీఏలో పలు గ్రూపుల్లో సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్టీ విద్యార్థినులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. మిగతా వివరాలకు 7901097706, 8121158330 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: తపస్

మాట్లాడుతున్న జిడ్డి ఎల్లం

తూప్రాన్, మే 5: పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం డిమాండ్ చేశారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఐదు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. స్థానికత ఆధారంగా అదనపు పోస్టులు సృష్టించి, జీవో 31 బాధితులకు న్యాయం చేయాలన్నారు. వేసవి సెలవుల్లోనే ఉద్యోన్నతులు బదిలీలు చేపట్టాలని, కార్పొరేట్ దవాఖానల్లో హెల్త్ కార్డులు పని చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనతో ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, నాయకులు భానుప్రసాద్, కోల వేణు, సురేందర్, సంజీవులు, రాము పాల్గొన్నారు.

కొల్చారం తహసీల్దార్‌గా శ్రీనివాసా చారి

కొల్చారం, మే 5: కొల్చరం తహసీల్దార్‌గా శ్రీనివాసా చారి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. శ్రీనివాసా చారి ఇంతకు ముందు కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించారు. ఇక్కడ పనిచేసిన మహ్మద్ గఫర్ మియా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

పోలీస్ వాహనాల విడిభాగాల వేలం

మెదక్ అర్బన్, మే5: ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ మహేందర్ ఆధ్వర్యంలో పోలీస్ వాహనాలకు ఉపయోగించిన విడిభాగాలు వేలం వేశారు. టైర్స్, బ్యాటరీల వేలం పాటలో 21 మంది వివిధ జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. టైర్లకు రూ.56వేలు, బ్యాటరీలకు 1.49 లక్షలు, వాహనాల విడి భాగాలకు రూ.18 వేలు అబ్దుల్ ఖలీల్ కామారెడ్డి జిల్లాకు చెందిన వ్యక్తి సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్‌డ